Washington State Department of
HEALTH



# మీ వాంక ఫ్లూ వ్యాక్సన్ తీసుకున విధానం

## వార్షిక ఫ్లూ వ్యాక్సిన్లు సురక్షితమైనవి, పైగా 6 నెలలు ఆపైబడినవాళ్ల కోసం సిఫార్సు చేయబడ్డాయి

- కేవలం 1 వార్షిక ఫ్లూ వ్యాక్సిన్‌తో ఫ్లూ కారణంగా వచ్చే తీవ్రమైన అనారోగ్యం నుండి చాలామంది తమను తాము రక్షించుకోవచ్చు.
- మొదటిసారిగా ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకుంటున్న లేదా గతంలో 1 డోసు ఫ్లూ వ్యాక్సిన్ మాత్రమే వేయించుకున్న 6 నెలల నుండి 8 ఏళ్ల వయసు పిల్లలు 2 డోసుల వ్యాక్సిన్ వేయించుకోవాలి. మీ చిన్నారికి 2 డోసులు అవసరమైతే, శరదృతువుకి ముందే మొదటి డోసు తీసుకోవడం గురించి మీ ప్రొవైడర్‌తో చర్చించండి. అలా చేస్తే శరదృతువులో ఫ్లూ సమస్యలు పెరిగే ముందే మీ చిన్నారికి పూర్తి స్థాయిలో వ్యాక్సిన్లు వేయించడానికి మీకు సమయం లభిస్తుంది.
- కొందరికి ఫ్లూ వల్ల తీవ్రంగా జబ్బుచేసే ప్రమాదం ఉంటుంది. ఇలాంటివాళ్లు ఆ కోవలోకే వస్తారు: 65 ఏళ్లు ఆపైబడినవాళ్లు, 5 ఏళ్ల కంటే తక్కువ వయస్సు పిల్లలు, గర్భిణీలు మరియు అంతర్లీన వైద్య సమస్యలు ఉన్నవాళ్లు (ఊపిరితిత్తుల వ్యాధి, గుండె జబ్బులు లేదా బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ లాంటివి).

## ఎలాంట ఫ్లూ వ్యాక్సను అందుబాటులో

### ఇంజక్ చయగలిగనవి

6 నెలల నుండి 64 ఏళ వయస్సు వాళ విషయంలోనైతే, ఫలానా బాండ్ ఫ్లూ వ్యాక్సన్ మాతమ తీసుకోవాలన సిఫార్సు ఏదీ లదు. 2023 24లో అందుబాటులోకి వచ్చిన అన్ని ఫ్లూ వ్యాక్సను 4 రకాల ఇన్‌ఫ్లుయెంజా వరస్‌ల నుండ రక్షణ అందిసాయి. పసుతం ఎక్కువగా వ్యాపిలో ఉన్న వైరస్ రకాలను నిరోధించేలా వ్యాక్సిన్ మిశమాన్ని పతి సంవత్సరం అప్‌డేట్ చేసుంటారు.

### నాసల్ స్ప్రే

2 ఏళ నుండి 49 ఏళ వయస్సువారి కోసం ఆమోదించబడిన ఈ వ్యాక్సిన్ లైవ్ అటెన్యూయేటెడ్ వ్యాక్సిన్ (LAIV). అయితే, గర్భిణల కోసం, రోగనిరోధక శకి లేనివాళ కోసం, వృదులు మరియు కొన్ని వైద్యపరమైన గాయాలు ఉన్నవాళ కోసం ఈ వ్యాక్సిన్ రకం సిఫార్సు చేయడం లదు.

### అధిక డోసు మరియు సహాయక వ్యాక్సిన్

ఈ వ్యాక్సిను మరింత బలమిన వ్యాధినిరోధక పతిస్పందనను కలిగిసాయి. 65 ఏళు ఆపైబడినవాళ కోసం ఈ వ్యాక్సిన్ రకం సిఫార్సు చసున్నారు.

DECEMBER 2023 820-247 Telugu

## ఫ్లూ వ్యాక్సిన్ ఎప్పుడు వేయించుకోవడం మంచిది?

ప్రతి సంవత్సరం అక్టోబర్ నెల ముగిసే లోపు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం మంచిది. ఆ తర్వాత కూడా, అంటే, అప్పటికే ఫ్లూ ప్రభావం ప్రారంభమైనప్పటికీ, వ్యాక్సిన్ వేయించుకోవడం ప్రయోజనకరంగానే ఉంటుంది. ఎందుకంటే, ఫ్లూ సంవత్సరం పొడవునా ఎప్పుడైనా రావచ్చు.

## ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల నాకు ఫ్లూ వస్తుందా?

ఫ్లూ వ్యాక్సిన్లు వేయించుకోవడం వల్ల ఫ్లూ రాదు. ఈ వ్యాక్సిన్లలో వ్యాధి కలిగించే అవకాశమే లేని క్రియారహితం చేయబడిన వైరస్ గానీ, మీ రోగనిరోధక వ్యవస్థకు ఫ్లూ వైరస్ లాగా కనిపించేలా రూపొందించిన ఒక కణం గానీ ఉంటుంది. నాసల్ స్ప్రే ఫ్లూ వ్యాక్సిన్‌లో సజీవ వైరస్ ఉన్నప్పటికీ, ఆ వైరస్‌లు మార్పు చేయబడినవి కాబట్టి, వాటి కారణంగా మీకు ఫ్లూ రాదు.

## ఒక ఫ్లూ వ్యాక్సిన్ కోసం ఎంత ఖర్చు చేయాలి?

ఫ్లూ వ్యాక్సిన్ ధరలో మార్పులు ఉండవచ్చు. చాలావరకు ఇన్సూరెన్సు కంపెనీలు ఫ్లూ వ్యాక్సిన్ ధరకి కవర్ అందిస్తున్నాయి. మీకు పూర్తిగా ఇన్సూరెన్స్ లేకపోతే లేదా తగినంత ఇన్సూరెన్ లేకపోతే, తక్కువ ధరకు లేదా పూర్తి ఉచితంగా ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడానికి సహాయపడే కార్యక్రమాలు ఉన్నాయి. 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎలాంటి ఖర్చు లేకుండా ఫ్లూ వ్యాక్సిన్లను వాషింగ్టన్ రాష్ట్రం అందిస్తోంది.

## ఫ్లూ వ్యాక్సిన్‌ని వేరే వ్యాక్సిన్లతోపాటు వేయించుకోవచ్చా?

అవును. ఇతర వ్యాక్సిన్లు వేయించుకునే సమయంలో ఫ్లూ వ్యాక్సిన్ కూడా వేయించుకోవడం సురక్షితం. మీరు అప్ టూ డేట్‌గా ఉండడం కోసం మీరు వేరే ఏ వ్యాక్సిన్లు వేయించుకోవాలో తెలుసుకోవడం కోసం దయచేసి మీ హెల్త్‌కేర్ ప్రొవైడర్ లేదా ఫార్మసిస్ట్‌తో మాట్లాడండి.

## గుడ్లు తింటే అలర్జీ వచ్చే సమస్య ఉన్నవారు ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవచ్చా?

గుడ్లు తింటే అలర్జీ వచ్చేవాళ్లు వారి వయస్సువాళ్లకు, ఆరోగ్య స్థితి ఉన్నవాళ్లకు తగిన ఏ ఫ్లూ వ్యాక్సిన్ (గుడ్లు ఆధారితమైనది మరియు కానిది) అయినా తీసుకోవచ్చు.

## నేను గర్భంతో ఉన్నాను. నేను ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవచ్చా?

లైసెన్స్ పొందిన, సిఫార్సు చేయబడిన క్రియారహితం చేసిన ఏ ఫ్లూ వ్యాక్సిన్‌నైనా గర్భిణీలు వేయించుకోవచ్చు. మీరు గర్భంతో ఉన్నప్పుడు నాసల్ స్ప్రే వ్యాక్సిన్ సిఫార్సు చేయడం లేదు. గర్భం ధరించడానికి ముందు, గర్భంతో ఉన్నప్పుడు లేదా ఆ తర్వాత, ఏ దశలోనైనా సరే ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకోవడం సురక్షితం. గర్భిణీలు వ్యాక్సిన్ వేయించుకున్నప్పుడు, వారిలోని యాంటీబాడీలు వారి శిశువులకు కూడా సంక్రమిస్తాయి. శిశువు పుట్టిన తర్వాత, వ్యాక్సిన్ వేయడానికి తగిన వయసు వచ్చే వరకు ఆ శిశువుని ఎన్నో నెలలపాటు ఫ్లూ నుండి రక్షించడంలో ఇది సహాయపడుతుంది. గర్భిణీలు సైతం COVID-19, Tdap మరియు RSV వ్యాక్సిన్లు వేయించుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

**మరింత తెలుసుకోవడానికి,**

**FluFreeWA.org**

**సందర్శించండి**

ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా doh.information@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.